# NATIONAL SERVICE SCHEME

# K.B. N. COLLEGE (A): VIJAYAWADA

## SOCIETY NEEDS TO BE MOBILIZED ON POLLUTION

02nd December, 2021

On the occasion of National Pollution Control Day on December 2, 2021, the National Service Scheme (NSS) Units and the NCC Unit planned a cycle rally to raise awareness among the public. Dr. V. Narayana Rao, the college's principal, who spoke at the demonstration, said that pollution in the air, water, and soil is increasing as a result of pollutants from the industrial sectors. People's food is also polluted as a result of pollution. Students are expected to educate others about such issues. The national capital, Delhi, is particularly polluted and in poor condition. The recent unpredictably severe rainfall have been blamed on climate change. The contamination of Versailles is being exacerbated by a lack of public knowledge and indifference. He claimed that if everything was polluted, including pure water and air, human survival would be in jeopardy. The pupils made a promise to avoid pollution on this day. NSS Program Officers Sri V. Seshagiri Rao, Sri J.Panduranga Rao, Sri. D.Pavan Kumar, and NCC Officer Captain K.P.T Vijaya Bhaskar, as well as others, arranged the event.



# కాలుష్య నివారణపై అవగాహన ర్యాలీ

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ) : పెరుగుతున్న కాలుష్యంపై విద్యార్థులు ప్రజలను చైతన్యవంతం చేయాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు సూచించారు. ఆ కళాశాల జాతీయ సేవా పథకం, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన నారాయణరావు మాట్లాడుతూ పారిశ్రామిక రంగాల నుంచి వస్తున్న విష పదార్థాలతో వాయు, జల, కాలుష్యాలు అధికమవుతున్నాయని చెప్పారు. విద్యార్థులు ఈ అంశంపై సమాజాన్ని చైతన్యవంతం చేయాలని కోరారు. కాలుష్యం కారణంగా ప్రజలు తినే ఆహారం కూడా కలుషితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడేందుకు, కాలుష్యానికి కారకులుగా కాకుండా ఉండేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రధానంగా దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని దారుణ పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. వాతావరణం సమతుల్యత దెబ్బతినటం వలన ఇటీవల



సైకిల్‌ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ నారాయణరావు

అనుకోని భారీ వర్షాలకు కారణమన్నారు. అవగాహనా రాహిత్యం, ప్రజల నిర్లక్ష్యంతో కాలుష్యాన్ని పెంచుతున్నాయన్నారు.

మంచినీరు, పీల్చేగాలి ఇలా ప్రతీది కాలుష్యానికి గురవుతుంటే మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. తొలుత కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కాలుష్యానికి దూరంగా ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వీఎస్ఆర్, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు జే పాండురంగారావు, డీ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 03 December 2021
https://epaper.sakshi.com/c/64717281

# కాలుష్యంతో భవిష్యత్ శూన్యం

## - కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు



కాలుష్య నియంత్రణ అవగాహనా సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్

పెరుగుతున్న కాలుష్యకారకాలతో భవిష్యత్ శూన్యం కానుందని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. ఆ కళాశాల జాతీయ సేవా పథకం, ఎన్‌సీసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు మాట్లాడుతూ పారిశ్రామిక రంగాల నుంచి వస్తున్న కాలుష్య కారకాలతో వాయు, జల, కాలుష్యాలు అధికమవుతున్నాయని చెప్పారు. విద్యార్థులు దీనిపై సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడేందుకు, కాలుష్యానికి కారకులుగా కాకుండా ఉండేందుకు ప్రయత్నించాలన్నారు. తొలుత కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా



కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి చెత్తను డంపర్‌బిన్‌లలో వేస్తున్న ఎన్‌సిసి క్యాడెట్లు

విద్యార్థులు కాలుష్యానికి దూరంగా ఉంటామని పలు అంశాలపై ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వీ.ఎస్‌రావు, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్‌లు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు జే పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి విజయవాడ Fri, 03 December 2021
epaper.prajasakti.com/c/67008997